
# GOVERNMENT DEGREE COLLEGE, MANTHANI

## PEDDAPALLI- Dist.

# NAAC B+ Grade Celebrations

# Press clippings




GOVT. DEGREE COLLEGE, MANTHANI - PEDDAPALLI
TELANGANA
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
మంథని
జి. పెద్దపల్లి, తెలంగాణ
ADMINISTRATIVE OFFICE
DIGITAL CLASS
LECTURE HALL


GOVT. DEGREE COLLEGE, MANTHANI · PEDDAPALLI
TELANGANA
ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని
జి. పెద్దపల్లి, తెలంగాణ
ADMINISTRATIVE OFFICE
DIGITAL CLASS
LECTURE HALL


GOVERNMENT DEGREE COLLEGE - MANTHANI
We Proudly Announce that Our College Accredited
B+
Grade by NAAC with a CGPA of 2.56 in 2nd Cycle 2022


GOVERNMENT DEGREE COLLEGE - MANTHANI
We Proudly Announce that Our College Accredited
B+
Grade by NAAC with a CGPA of 2.56 in 2nd Cycle 2022


GOVERNMENT DEGREE COLLEGE - MANTHANI
We Proudly Announce that Our College Accredited
B+
Grade by NAAC with a CGPA of 2.56 in 2nd Cycle 2022


We Proudly Announce that Our College Accredited
B+
Grade by NAAC with a CGPA of 2.58 in 2nd Cycle 2022


B+


B+


B+

# మంథని డిగ్రీ కాలేజీకి న్యాక్ బీ ప్లస్




**విద్యార్థులతో ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు**

మంథనిరూరల్, నవంబర్ 2: మల్లేపల్లి శివారులోని మంథని డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు దక్కింది. బీప్లస్ గ్రేడ్ లభించింది. ఈ మేరకు బుధవారం కాలేజీ ప్రిన్సిపాల్ తాహేర్ హుస్సేన్ వివరాలు వెల్లడించారు. న్యాక్ బృందం గత నెల 28, 29 తేదీల్లో కాలేజీని సందర్శించిందని పేర్కొన్నారు. సౌకర్యాలు, విద్యాబోధన, విద్యార్థుల హాజరుశాతం, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిందని తెలిపారు. బెంగళూర్‌లోని న్యాక్ సెంటర్‌కు నివేదించగా పరిశీలించిన ఉన్నతాధికారులు డిగ్రీ కళాశాలకు బీ ప్లస్ గ్రేడ్ కేటాయించిందని వెల్లడించారు. కళాశాలకు న్యాక్ గుర్తింపు దక్కడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈమేరకు బుధవారం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి కళాశాలను అగ్రగామిగా నిలబెడతామని పేర్కొన్నారు.

ABN
ఆంధ్రజ్యోతి

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బీ-ప్లస్ గ్రేడ్



హర్షం వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మంథని, నవంబర్ 2: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బీ-ప్లస్ గ్రేడ్ లభించినట్లు ప్రిన్సిపాల్ తహేర్ హుస్సేన్ బుధవారం తెలిపారు. ఇటీవల కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం అధికారులు కళాశాలలో పరిశీలన అనంతరం వారు సమర్పించిన సీజీపీఏ-2.56తో మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బీ-ప్లస్ గ్రేడ్ లభించినట్లు తెలిపారు. న్యాక్ గుర్తింపుతో తమ కళాశాలలో అధిక మొత్తంలో నిధులు సమకూరి విద్యార్థులకు, కళాశాలకు అవసరమైన సౌకర్యాలు, ప్రయోగశాలలు నిర్మించుకోవాటానికి వీలు కలుగుతుందన్నారు. తమకు సహకరించిన కళాశాల విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, జేడీ రాజేంద్రసింగ్, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ, మల్లెపల్లి సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ, పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండేల మారుతి,

Date: 03/11/2022, Edition: Peddapally District, Page: 5
Source : https://epaper.andhrajyothy.com

# మంథని డిగ్రీ కళాశాలకు బీ ప్లస్ గ్రేడ్




అంబేడ్కర్ కూడలి వద్ద సంబరాలు జరుపుకొంటున్న విద్యార్థులు

**మంథని గ్రామీణం, న్యూస్‌టుడే:** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బృందం బి ప్లస్ గ్రేడ్ కేటాయించింది. గతం కంటే మెరుగైన ర్యాంకు రావడాన్ని స్వాగతిస్తూ విద్యార్థులు మంథని ప్రధాన కూడలిలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. గత నెల 28, 29 తేదీల్లో మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం పరిశీలించింది. వసతులను, బోధన, విద్యార్థుల మార్కులు, వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని కళాశాలకు సీజీపీఏ 2.56తో బీ ప్లస్ గ్రేడ్ కేటాయించింది. 2016లో కళాశాలకు సీజీపీఏ 2.25తో బీ గ్రేడ్ వచ్చింది. కళాశాలకు కేటాయించిన గ్రేడ్ అయిదేళ్ల పాటు కొనసాగుతుందని ప్రిన్సిపల్ తాహేర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మల్లేపల్లి నుంచి మంథని అంబేడ్కర్ కూడలి వరకు బ్యాండ్‌మేళంతో బాణాసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. సర్పంచి తిరుపతమ్మరవి, విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు మారుతి, అధ్యాపకులు భారత్, ముకుందం, అమర్‌నాథ్, కృష్ణ, మాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# డిగ్రీ కాలేజీకి న్యాక్ బి ప్లస్ గ్రేడ్

**- అరుదైన ఘనత సాధించిన మంథని ప్రభుత్వ కళాశాల**

**మంథని రూరల్, నవంబర్ 2 (ప్రభన్యూస్):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అరుదైన ఘనత దక్కింది. ఇటీవల న్యాక్ బృందం కళాశాలను సందర్శించి పలు విషయాలను, విద్య సంబంధిత అంశాలపై దృష్టిసారించి కళాశాల పనితీరుపై న్యాక్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఇందులో భాగంగా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బి ప్లస్‌తో అరుదైన ఘనత సొంతం చేసుకుంది. అక్టోబర్ 28, 29 తేదీలలో కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం కళాశాల లోనిమౌలిక వసతులను, విద్యా సంబంధిత విషయాలను, అనుబంధ విద్యాసహాయక విషయాలను, విస్తృత కార్యక్రమాలను పరిశీలించి, పూర్వవిద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థుల, అధ్యాపకబృందంతో సమావేశాలు నిర్వహించి పూర్తి నివేదికను న్యాక్ బృందం బెంగుళూరులో సమర్పించారు. నివేదిక ఆధారంగా సిజిపిఏ 2.56తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని బిప్లస్ గ్రేడ్ సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ ఎండి. తాహెర్ హుస్సేన్ తెలిపారు. ఈ గ్రేడ్ ద్వారా కళాశాలకు మరిన్ని నిధులు సమకూరే అవకాశం ఉందని, తద్వారా అవసరమైన అవస్థాపన



ఆనందంలో ప్రిన్సిపల్, విద్యార్థులు

సౌకర్యాలను, అదనపు తరగతిగదులను, ప్రయోగశాలలను సమకూర్చుకోవచ్చని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో న్యాక్ చే బి ప్లస్ గ్రేడ్ సాధించిన ఏకైక కళాశాల మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని, ఈ ఘనత సాధించిన ఈ కళాశాలలో విద్యార్థులు చేరి తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలని ఆయన కోరారు. కళాశాల బి గ్రేడ్ సాధించడం పట్ల మంథని విద్యార్థిని, విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు బెజ్జంకి డిగంబర్, కొండేల మారుతిలు హర్షం వ్యక్తం చేశారు. ఘనత సాధించడానికి తోడ్పడిన కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, జెడి రాజేంద్ర సింగ్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్టశైలజ, పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండెల మారుతి, డిగంబర్, విద్యార్థుల తల్లిదండ్రుల మండలి ప్రతినిధి శ్రీధర్ రావు, సీతారామ సేవా సదన్ నిర్వాహకులు, అధ్యాపక, బోధనేత సిబ్బందికి, విద్యార్థులకు ప్రిన్సిపాల్ తాహిర్ హుస్సేన్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాప కులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి వేడుకలు చేశారు. ఈకార్యక్రమంలో న్యాక్ కో ఆర్డినేటర్ డా. భారత్,అకడమిక్ కో-ఆర్డినేటర్ కృష్ణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అధ్యాపక బృందం పర్శయ్య, అమర్నాథ్, సతీష్, ముకుందాం, రజిత, మానస, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బిగ్రేడ్ ఘనత

**నవతెలంగాణ - మంథని :** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల న్యాక్ బృందం సందర్శించి పలు విషయాలను, విద్య సంబంధిత అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలకు బీగ్రేడ్‌తో అరుదైన ఘనత సొంతం చేసుకుంది. అక్టోబర్ 28, 29 తేదీలలో కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం కళాశాలలో మౌలిక వసతులను, విద్యా సంబంధిత, అనుబంధ విద్యాసహాయక విషయాలను, విస్తృత కార్యక్రమాలను పరిశీలించింది. పూర్వ విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల, అధ్యాపకులతో సమావేశాలు నిర్వహించి పూర్తి నివేదికను న్యాక్ బృందం బెంగళూరులో సమర్పించగా వారు సమర్పించిన నివేదిక ఆధారంగా సిజిపిఏ 2.56తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,



బి గ్రేడ్ రావడం పట్ల విద్యార్థుల ఆనందోత్సవాలు

మంథని బి గ్రేడ్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎండి. తాహెర్ హుస్సేన్ తెలిపారు. ఈ గ్రేడ్ ద్వారా కళాశాలకు మరిన్ని నిధులు సమకూరే అవకాశం ఉందని, తద్వారా అవసరమైన సౌకర్యాలను, అదనపు తరగతి గదులను, ప్రయోగశాలలను సమకూర్చుకోవచ్చని చెప్పారు. జిల్లా స్థాయిలో న్యాక్ చే బిగ్రేడ్ సాధించిన ఏకైక కళాశాల మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని తెలిపారు. ఈ ఘనత సాధించిన ఈ కళాశాలలో విద్యార్థులు చేరి తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంథని విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు బెజ్జంకి డిగంబర్, కోండేల మారుతి హర్షం వ్యక్తం చేశారు. అలాగే మంథని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు టపాసులుపేల్చి మిఠాయిలు పంచి వేడుకలు చేశారు. కార్యక్రమంలో న్యాక్ కో ఆర్డినేటర్ డాక్టర్ భారత్, అకడమిక్ కో-ఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు పర్శయ్య, అమర్నాథ్, సతీష్, ముకుందం, రజిత, మానస, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

Date: 03/11/2022, Edition: KARIMNAGAR, Page: 3
Source : https://epaper.navatelangana.com/

# మంథని డిగ్రీ కళాశాలకు మహర్దశ



మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ఆనందం వ్యక్తం చేస్తున్న అధ్యాపక బృందం

- న్యాక్ సీజీపీఏ 2.56 బీప్లస్‌తో జాతీయ స్థాయి గుర్తింపు
- కళాశాల అభివృద్ధికి రూసా నుంచి రూ.2కోట్లకు అవకాశం
- విద్యార్థులు, సౌకర్యాలు మరింత మెరుగు
- ఫలించిన కృషి.. అధ్యాపకుల్లో ఆనందం

**మంథని:** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరుదైన ఘనత సాధించింది. న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడియేషన్ కౌన్సిల్) ద్వారా సీజీపీఏ 2.56 బీ ప్లస్ గ్రేడ్‌తో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని కళాశాలల కంటే మెరుగైన స్థానాన్ని కైవసం చేసుకుంది.

**ఆరేళ్ల తర్వాత అరుదైన అవకాశం**

కళాశాలకు 2016 ఫిబ్రవరిలో బీ 2.5 గుర్తింపు లభించింది. ఆ తర్వాత ఎలాంటి అవకాశం పొందలేదు. న్యాక్ గుర్తింపు కోసం రెండున్నరేళ్ల క్రితమే కళాశాల నుంచి ఎస్ఎస్ఆర్ రిపోర్టును సమర్పించారు. కళాశాలకు పక్కా భవనం, సరిపడా విద్యార్థులు, సౌకర్యాలు, ఇతరత్రా అంశాలపై ఆధారాలు సమర్పించారు. ఆ రిపోర్టును పరిశీలించిన కమిటీ పలు రిమార్కులను చూపించింది. ఆ మేరకు సవరణలు చేసి తుది రిపోర్టును పంపించారు. ఎస్ఎస్ఆర్‌లో పొందుపర్చిన అంశాల ఆధారంగా గతనెల 28, 29 తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను పరిశీలించింది. వసతులు, విద్యాసంబంధిత విషయాలు, సహాయక సౌకర్యాలపై ఆరాతీసింది. పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించింది. న్యాక్ చైర్మన్ డాక్టర్ వసంత్‌హిలాని రెడ్డి, కో–ఆర్డినేటర్ యాగాటి చిన్నారావు, సభ్యుడు బషీర్ అహ్మద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి బెంగళూరులోని న్యాక్‌కు తుది నివేదిక సమర్పించారు. అక్కడి కమిటీ ఎస్ఎస్ఆర్ రిపోర్టుతోపాటు ఫిజికల్ విజిట్ ఆధారంగా వచ్చిన నివేదిక ప్రకారం కళాశాలకు అరుదైన గుర్తింపును ప్రకటించింది. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సీ గ్రేడ్, గోదావరిఖనికి బీ గ్రేడ్ ఉండగా.. మంథని మాత్రం బీ ప్లస్ 2.56తో ఈ గుర్తింపును దక్కించుకుంది.

**రూసా నుంచి రూ. 2కోట్లు వచ్చే అవకాశం**

న్యాక్ గుర్తింపు సర్టిఫికెట్‌కు ఐదేళ్ల పరిమితి ఉంటుంది. అర్హత సాధించిన కళాశాలకు గ్రేడింగ్ ఆధారంగా నిధులు కేటాయిస్తారు. బీ ప్లస్ 2.5 గ్రేడ్ సాధించిన కళాశాలకు కేంద్ర ప్రభుత్వం రూసా ద్వారా రూ.2కోట్లు వెచ్చిస్తుంది. ఆ నిధులు ప్రస్తుతం మంథని కళాశాలకు వచ్చే అవకాశముంది.

**కళాశాలలో సౌకర్యాలు ఇలా..**

- బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కంప్యూటర్ ల్యాబ్‌లు
- నిషూ నీడలో కళాశాల, వైఫై సౌకర్యం
- నాలుగెకరాల విశాలమైన స్థలంలో కళాశాల.
- మూడున్నర ఎకరాల్లో మైదానం, అరెకరంలో పక్కా భవనాలు
- విద్యార్థులు ఆన్‌లైన్ పాఠాలు వినేలా వర్చువల్ క్లాస్ రూం
- నాల్గు డిజిటల్ క్లాస్ రూంలు
- ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యా సంస్థగా గుర్తింపు (ఐఎస్ఓ)
- మహిళల భద్రతకు ఉమెన్ ఎంపవర్‌మెంట్ (డబ్ల్యూఈసీ)
- విద్యార్థులకు డైరెక్ట్ ప్లేస్‌మెంట్ అవకాశం( టాస్క్)
- నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కల్గిన అధ్యాపకులు
- 6,200 పుస్తకాలతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్
- అధ్యాపకులు 15, విద్యార్థులు 220 మంది

**కళాశాలను వినియోగించుకోండి**

డిగ్రీ కళాశాలకు అరుదైన గుర్తింపు లభించింది. ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ల్యాబ్‌లు, ప్రత్యేక అర్హతలు కల్గిన అధ్యాపక బృందం ఉన్నారు. న్యాక్ గుర్తింపుతో కళాశాలో మరిన్ని సౌకర్యాలకు అవకాశం కలిగింది. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– తాహెర్ హుస్సేన్, ప్రిన్సిపాల్


B+


GOVERNMENT DEGREE COLLEGE - MANTHANI
We Proudly Announce that Our College Accredited
B+
Grade by NAAC with a CGPA of 2.56 in 2nd Cycle 2022
PRINCIPAL , STAFF & STUDENTS
IIFL